**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.20-12-2013న ఉదయం గం.10.30 ని.లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/215- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఉత్తర్వులు నెం.1341, తేది: 30-08-2013ను చదవడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న 16 మంది ఫుల్ టైం కంటింజెంటు ఎంప్లాయీస్ వారికి కనీస టైం స్కేలు మంజూరు చేయవలసినదిగా గౌరవ ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త నందు కంప్లైంట్ నెం.761/2012లో నమోదు చేసియున్నారు. సదరు కంప్లైంట్ నందు సెక్రటరీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంటు డిపార్టుమెంటు వారు మొదటి ప్రతివాదిగా, కమీషనర్ మరియు డైరెక్టరు ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు రెండవ ప్రతివాదిగా మరియు కమీషనరు, విజయవాడ నగరపాలక సంస్థ వారు మూడవ ప్రతివాదిగా ఉండియున్నారు. గౌరవ లోకాయుక్త వారికి సదరు కంప్లైంట్‌పై రిపోర్టులు పంపడమైనది. గవర్నమెంటు వారు సమర్పించిన రిపోర్టు నందు విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న ఫుల్ టైం కంటింజెంటు ఎంప్లాయీస్‌కు G.O.Ms.No.212, dt.22-4-1994 మరియు G.O.(P) 112, dt.23-7-97 ప్రకారము మినిమం టైం స్కేలు వర్తింపు చేయుట కుదరదని మరియు సదరు ఫుల్ టైం కంటింజెంటు ఎంప్లాయీస్‌కు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము కనీస వేతనము వర్తింపు చేయవలసినదిగా ఉత్తర్వులు నెం.G.O.Rt.No.1341, dt.30-8-2013న ఉత్తర్వులు జారీ చేసియున్నారు. సదరు ఉత్తర్వులలో విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న 16 మంది ఫుల్ టైం కంటింజెంటు ఎంప్లాయీస్‌లో 4గురు యిదివరలోనే మరణించినందున, యిద్దరికి సదరు కనీస వేతనము వర్తింపుకు వీలు లేనందున కేవలము 10 మందికి మాత్రమే కనీస వేతనము మంజూరు చేసియున్నారు. కలెక్టరు మరియు డిస్ట్రిక్టు మెజిస్ట్రేటు, కృష్ణా వారి ఉత్తర్వులు B/6502/2012, Dt.21-3-2013 ప్రకారము అన్ స్కిల్డు లేబరుకు రోజుకు రూ.275/-లు చొప్పున చెల్లించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసియున్నారు. సదరు గవర్నమెంటు వారి ఉత్తర్వులు మరియు కలెక్టరు గారి ఉత్తర్వుల ప్రకారము 10 మంది కంటింజెంటు ఎంప్లాయీస్‌కు ది.30-08-2013 నుండి కనీస వేతనము రూ.275/-లు చెల్లించుటకుగాను మరియు సదరు గవర్నమెంటు వారి ఉత్తర్వులను రికార్డు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.సి6-144528/2011).

2/216- శ్రీ బి.వి.యస్. నాగరాజు, అకౌంటెంటుగా విజయవాడ నగరపాలక సంస్థ యందు పనిచేయుచున్నారు. ది.04-11-2013న దాఖలుపరచిన అర్జీలో శ్రీ బి.వి.యస్. నాగరాజు, అకౌంటెంటు తన యొక్క ఆరోగ్య పరిస్థితి మరియు వ్యక్తిగత కారణముల దృష్ట్యా విధులను సక్రమముగా నిర్వర్తించలేకపోవుచున్నానని, కావున ది.31-01-2014 నుండి స్వచ్ఛందముగా పదవి నుండి వైదొలగుటకు అనుమతించవలసినదిగా ఆఫీసు వారిని కోరియున్నారు. అతని సర్వీసు పుస్తకము ననుసరించి వీరికి ది.30-06-2014 వరకు సర్వీసు యున్నది. ఆఫీసు వారు వీరి యొక్క స్వచ్ఛంద విరమణ గురించి మరియొకసారి పునరాలోంచుకొనవలసినదిగా తెలియజేయుటమైనది. దరిమిలా వారు ది.03-12-2013న ఆఫీసు వారిచ్చిన నోటీసునకు తను స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు నిశ్చయించుకొనియున్నానని, ది.31-01-2014 సాయంత్రము నుండి స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

కావున, శ్రీ బి.వి.యస్. నాగరాజు, అకౌంటెంటు గారిని ది.31-01-2014 సాయంత్రము నుండి స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతి మంజూరు చేయుచూ వ్రాసిన ఆఫీసు వారి సూచన కౌన్సిల్ వారి ఆమోదము కొరకు వుంచడమైనది. (ఆర్.సి.సి1-149011/2013).

3/217- ప్రభుత్వము వారు జారీ చేసిన జి.ఓ.యం.యస్. నెం.294, ది.26-10-2013లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు మున్సిపల్ కార్పోరేషన్ ఉద్యోగులకు, కరువు భత్యము 54.784% నుండి 63.344% వరకు పెంచుతూ, ది.01-07-2013 నుండి ది.30-09-2013 వరకు ప్రావిడెంటు ఫండు ఖాతాలో జమ చేయుటకు మరియు ది.01-10-2013 నుండి నగదు రూపములో

జీతమతోపాటు పెంచిన కరువు భత్యమును చెల్లించుటకుగాను సదరు జి.ఓ.ను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (ఆర్.సి.సి1-111204 / 2010)

4/218- గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.296, ది.28-10-2013 నందు సూచించినట్లు డియర్‌నెస్ రిలీఫ్ 54.784% నుండి 63.344% వరకు పెంచుతూ, ది.01-07-2013 నుండి ది.31-10-2013 వరకు అరియర్సు చెల్లించుటకు మరియు నవంబరు, 2013లో చెల్లించబడు పింఛను డిసెంబరు, 2013 నెలలో చెల్లించవలసినదిగా సూచించడమైనది.

కావున, గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.296, ది.28-10-2013 నందు సూచించినట్లు డియర్‌నెస్ రిలీఫ్ విజయవాడ నగరపాలక సంస్థలోని సర్వీసు పింఛనుదార్లు మరియు కుటుంబ పింఛనుదార్లకు వర్తింపు చేయుటకుగాను అనుమతి కొరకు మరియు రికార్డు నిమిత్తము కౌన్సిల్ వారి ముందు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(అర్.సి.సి11-16603/2006)

5/219- విజయవాడ కండ్రికలో గల స్టార్మ్ వాటర్ డ్రైను అభివృద్ధి పనులు కొరకు రూ.108.41 లక్షలు 2012-13 ఆర్థిక సంవత్సరమునకు 13వ ఆర్థిక ప్రణాళిక కమీషన్ వారి గ్రాంటు నుండి కమీషనరు మరియు డైరక్టరు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు వారి ప్రొసీడింగ్స్ నెం.6267/13 FC/2012-13/41/344, తేది.19-03-2012 ద్వారా మంజూరు చేసినారు. కండ్రిక ప్రాంతములో గల మూడు డివిజనులు అనగా 57, 58 మరియు 59 నుండి వచ్చు మురుగు నీటిని పైపుల ద్వారా కండ్రికలోని D.P. స్టేషనుకు తరలించుట జరుగుచున్నది. ఈ D.P. స్టేషను 1992వ సంవత్సరములో నిర్మితమైనందున అక్కడ ఉన్న మెషినరీ, పైపులు బాగా పాతబడిపోయినవి. అక్కడ మెషినరీ యొక్క పంపింగ్ సామర్థ్యము 638 $M^3$/Hour వుండి సరిపోనందున వాటి స్థానములో ప్రస్తుత అవసరములకు తగిన విధముగా క్రొత్త మెషినరీ, పైపులు ఏర్పాటు చేయుట కొరకు 2013-14 SS రేట్ల ప్రకారము రూ.108.41 లక్షల వ్యయముతో అంచనాలు తయారు చేయడమైనది. సదరు అంచనాలు కౌన్సిలు వారి ముందుంచుచూ సదరు అంచనాల ప్రకారము పరిపాలనాపరమైన అనుమతి మరియు టెండర్లు పిలుచుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరుతూ వచ్చిన ఆఫీసు సూచన చదవటమైనది. (ఆర్.సి.ఇ11-119180/2013).

6/220- విజయవాడ నగరపాలక సంస్థ డా. కె.యల్. రావు హెడ్ వాటర్ వర్క్సు, రామలింగేశ్వర నగర్ వాటర్ వర్క్సు (10 యం.జి.డి. ప్లాంటు) 59 రిజర్వాయర్లు మరియు బూస్టర్ పంపు సెట్లు దగ్గర SCADA సిస్టమ్‌ను జె.యన్.యన్.యు.ఆర్.యం., పథకంలో భాగంగా రూ.3.00 కోట్లతో ఏర్పాటు చేసి గత 3 సంవత్సరములుగా SCADA ను M/s.ఎఫ్‌ట్రానిక్స్ సిస్టమ్స్ (ప్రైవేట్) లిమిటెడ్, విజయవాడ వారిచే నిర్వహించుట జరిగినది. వారి నిర్వహణ కాల పరిమితి ది.31-07-2013తో ముగిసినది.

మంచినీటి సరఫరాలో SCADA సిస్టమ్ మన రాష్ట్రములోనే మొదటగా విజయవాడ నగరపాలక సంస్థలో ఏర్పాటుచేసి విజయవంతముగా గత 3 సంవత్సరములుగా నిర్వహించుట జరిగినది. ఈ పద్ధతి వలన హెడ్ వాటర్ వర్క్సులోని కంట్రోల్ రూమ్ నుండి ఆన్ లైన్ ద్వారా నగరములోని మంచినీటి సరఫరాను పర్యవేక్షించుటకు, మంచినీటి వృధాను నివారించుటకు మరియు ఆన్‌లైన్‌లో క్లోరినేషన్ పరిశీలించుటకు వీలు కలుగుచున్నది. విపత్తు సమయములలో మంచినీటి సరఫరా నిర్వహణకు ఈ పద్ధతి చాలా బాగా ఉపయోగపడినది. కావున, SCADA సిస్టమ్ నిర్వహణను కొనసాగించవలసిన ఆవశ్యకత వున్నది.

కావున, కౌన్సిల్ సి.ఆర్. నెం.02/212, తేది: 17-10-2013లో రూ.1,26,00,000.00 అంచనాను పరిపాలన మంజూరు కొరకు ప్రభుత్వము వారిని కోరుటకు ఆమోదించడమైనది. కాని ఆంధ్రప్రదేశ్ గెజిట్ పార్టు IVB ఎక్స్‌ట్రార్డినరీ ది.16-07-2013 నందు విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ యాక్టు 1981 సెక్షను 5కు బదులుగా కొత్త సెక్షను ఉంచడమైనది. దాని ప్రకారం విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్‌కు పనులు శాంక్షన్ పరిధిని రూ.50 లక్షలు పైబడి మరియు రూ.200 లక్షలకు లోబడి ఆమోదించవచ్చును. కావున సి.ఆర్. నెం.2/212,

తేది:17-10-2013ను రద్దుపరచుచూ SCADA సిస్టమ్‌ను 3 సంవత్సరముల కాలము నిర్వహించుటకు నిర్వహణా చార్జీల నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.1,26,00,000/- (ఒక కోటి ఇరువది ఆరు లక్షలు) లకు పరిపాలన మంజూరు కొరకు మరియు ఈ పని ఖర్చును 2013-2014 బడ్జెట్ 57వ పేజీలో వాటర్ సప్లై నిర్వహణ నిమిత్తము కేటాయించిన రూ.4.00 కోట్ల మున్సిపల్ నిధుల నుండి చేపట్టుటకు ఆమోదం కోరుటకు వ్రాసిన ప్రియాంబులును కౌన్సిల్ వారి ఆమోదం కోరడమైనది. (Rc.E6-142657/2013).

7/221- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు జి.ఓ.ఆర్.టి. నెం.471 టి.ఆర్. & బి (ఆర్.1) డిపార్టుమెంటు, తేది: 20-04-2007 ద్వారా ఏర్పాటు చేయబడిన చీఫ్ ఇంజనీర్సు కమిటీ వారు తేది: 5-8-2013న సమావేశమై 2013-14 సంవత్సరమునకు కావలసిన కామన్ స్టాండర్డ్ షెడ్యూలు రేట్లను అన్ని ఇంజనీరింగ్ డిపార్టుమెంటులకు వర్తించు విధముగా నిర్ణయించినారు. చీఫ్ ఇంజనీర్సు కమిటీ వారు ప్రొసీడింగ్స్ నెం.CEB / TA8 / AEE3 / B-SOR - 2013-14, తేది: 05-08-2013 నందు 2013-14 సంవత్సరమునకు సంబంధించిన రేట్లను వెబ్‌సైట్ ద్వారా విడుదల చేసినారు.

అందుచేత చీఫ్ ఇంజనీర్సు కమిటీ వారు 2013-14 సంవత్సరమునకు ప్రొసీడింగ్స్ నెం.CEB/TA8/AEE3/B-SOR-2013-14, తేది: 05-08-2013 ద్వారా నిర్ణయించిన కామన్ స్టాండర్డ్ షెడ్యూలు రేట్లను కౌన్సిల్ వారి ముందుంచుచూ సదరు రేట్లను విజయవాడ నగరపాలక సంస్థ తయారుచేయు అంచనాలలో అమలుపరచుటకు కౌన్సిల్ వారికి తెలియపర్చడమైనదను ఆఫీసు సూచన చదవటమైనది. (ఆర్.సి.సి.ఇ-11318/2013).

8/222- విజయవాడ నగరములో అభివృద్ధి పనులు చేపట్టు నిమిత్తము 2013-2014 ఆర్థిక సంవత్సరమునకు 13వ ఆర్థిక ప్రణాళిక కమీషన్ వారు మంజూరు చేసిన రూ.1978.02 లక్షల అంచనా విలువతో 25 పనులు చేపట్టుట కొరకు కౌన్సిలు వారు వారి తీర్మానము నెం.1/169, తేది.25-04-2013 న అనుమతి ఇచ్చినారు. తదుపరి సదరు తీర్మానమును కమీషనరు మరియు డైరక్టరు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారికి పంపుచూ పరిపాలనా సంబంధిత ఆమోదము మరియు సాంకేతిక ఆమోదము మరియు టెండర్లను ఈ ప్రొక్యూర్‌మెంట్ ద్వారా పిలుచుట, యాభై లక్షలు మరియు ఆ పై విలువ కలిగిన పనులకు పరిపాలనా సంబంధిత ఆమోదము కొరకు వ్రాయటమైనది.

తదుపరి కమీషనరు మరియు డైరక్టరు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు వారి ప్రొసీడింగ్స్ నెం.6267/13th FC/CDMA/2013-14, Dt.13-09-2013 నందు వరుస నెం.2 నుండి 19, 21 నుండి 26 మరియు 28 వరకు మొత్తము రూ.1748.20 లక్షలకు అనుమతి మంజూరు చేయుచూ మరియు వరుస నెం.1, 20, 27లో చూపబడిన పనులను సవరించి సవరణ ప్రతిపాదనలు పంపవలసినదిగా కోరియున్నారు.

**పనుల లిస్టు**

| క్రమ సంఖ్య | సర్కిల్ నెం. | పని వివరము | ప్రతిపాదిత అంచనా విలువ రూ. లక్షలలో | ఆమోదిత అంచనా విలువ రూ. లక్షలలో | రిమార్కులు |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1. | 1 | ఉర్మిళా సుబ్బారావు నగర్ మరియు కబేళా రోడ్డు జంక్షన్ నందు కల్వర్టు నిర్మాణము | 25.00 | 0.00 | సవరణ ప్రతిపాదనలు కోరియున్నారు. |
| 2. | 1 | ఉర్మిళా సుబ్బారావు నగర్ నందు 1500 కె.ఎల్. కెపాసిటి గల ఇ.ఎల్.ఎస్.ఆర్. నిర్మాణము | 300.00 | 300.00 | |
| 3. | 1 | 50వ డివిజను నందు కేదారేశ్వరపేట 5వ లైను నుండి సి.కె.రెడ్డి రోడ్డు వరకు స్టార్మ్ వాటర్ డ్రయిన్స్ నిర్మాణము | 24.00 | 24.00 | |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
|---|---|---|---|---|---|
| 4. | 1 | మల్లిఖార్జునపేట ఇ.ఎల్.ఎస్.ఆర్. వద్ద ప్రస్తుతము ఉన్న రూఫ్ శ్లాబ్‌ను తొలగించి క్రొత్త ఆర్.సి.సి. రూఫ్ శ్లాబు నిర్మాణము | 16.00 | 16.00 | |
| 5. | 2 | రాజీవ్ నగర్ ఇ.ఎల్.ఎస్.ఆర్. నుండి ఉడా కాలనీ ఇ.ఎల్.ఎస్.ఆర్. వరకు పంపింగ్ మెయిన్ వేయుట | 60.00 | 60.00 | |
| 6. | 2 | వాంబేకాలనీ ఇ.ఎల్.ఎస్.ఆర్. కు ఇన్‌లెట్ పంపింగ్ మెయిన్ వేయుట | 10.00 | 10.00 | |
| 7. | 2 | కేదారేశ్వరపేట డి.పి.స్టేషన్ లో ఉన్న సీవేజ్ పంప్ సెట్లను ఎలక్ట్రికల్ పానెల్ బోర్డు ద్వారా మార్చుట. | 50.00 | 50.00 | |
| 8. | 2 | తుమ్మలపల్లి కళాక్షేత్రము నుండి చిట్టూరి విశ్వేశ్వరయ్య బ్రిడ్జి వరకు 800mm dia PSC పైపులైనును 800mm dia DI పంపింగ్ మెయిన్‌గా మార్చుట. | 130.00 | 130.00 | |
| 9. | 2 | రాజీవ్ నగర్ ఇ.ఎల్.ఎస్.ఆర్. కు 600mm dia PSC పైపులైనును DI పంపింగ్ మెయిన్‌గా మార్చుట. | 81.00 | 81.00 | |
| 10. | 3 | గులామ్ మొహిద్దీన్ నగర్ 750 కె.ఎల్. కెపాసిటి గల ఇ.ఎల్.ఎస్.ఆర్. కు 250 mm dia DI పంపింగ్ మెయిన్ వేయుట. | 28.00 | 28.00 | |
| 11. | 3 | గులామ్ మొహిద్దీన్ నగర్ 750 కె.ఎల్. ఇ.ఎల్.ఎస్.ఆర్. నుండి 250 mm & 200 mm dia OD HDPE గ్రావిటి మెయిన్ వేయుట. | 30.00 | 30.00 | |
| 12. | 3 | మోడల్ గెస్ట్ హౌస్ వద్ద రా వాటర్ ఇన్‌టేక్ వెల్ నుండి రథం సెంటర్ వరకు 1000 mm dia DI పంపింగ్ మెయిన్ వేయుట. | 194.00 | 194.00 | |
| 13. | 3 | మాచవరం SRR & CVR కాలేజ్ వద్ద 1500 కె.ఎల్. ఇ.ఎల్.ఎస్.ఆర్.ను ఫిల్లింగ్ చేయుటకు 300 mm dia డి.ఐ. గ్రావిటి మెయిన్ వేయుట. | 30.00 | 30.00 | |
| 14. | 3 | మాచవరం 1500 కె.ఎల్. ఇ.ఎల్.ఎస్.ఆర్. కు సి.ఐ. ఇన్‌లెట్, అవుట్ లెట్, ఓవర్ ఫ్లో, స్కవర్ పైపులు మరియు డి.ఐ. వాల్వులు వేయుట. | 23.00 | 23.00 | |
| 15. | 3 | ప్రకాశం బ్యారెజి, రా వాటర్ ఇన్‌టేక్ వెల్ కు గంగిరెడ్డుల దిబ్బ 46 MLD WTP వద్ద 250 KVA ట్రాన్స్‌ఫార్మర్ పెట్టుట | 15.00 | 15.00 | |
| 16. | 3 | మొగల్‌రాజపురం 200 కె.ఎల్.జి.ఎల్.ఎస్.ఆర్. నుండి 150 mm dia ఎం.ఎస్. డిస్ట్రిబ్యూషన్ మెయిన్ వేయుట | 20.00 | 20.00 | |
| 17. | 3 | మట్టా శ్యామ్యూల్ రోడ్డు (వాటర్ ట్యాంక్ రోడ్డు) నందు 300 mm dia ఆర్.సి.సి. వాటర్ సప్లయి డిస్ట్రిబ్యూషన్ లైనును హెచ్.డి.పి.ఇ. పైపులుగా మార్చుట. | 30.00 | 30.00 | |
| 18. | 3 | కళానికేతన్ రోడ్డు నందు నందు 300 mm dia ఆర్.సి.సి. వాటర్ సప్లయి డిస్ట్రిబ్యూషన్ లైనును హెచ్.డి.పి.ఇ. పైపులుగా మార్చుట మరియు యం.జి. రోడ్డు నందు ఇంటర్ కనెక్షన్‌లను మార్చుట. | 30.00 | 30.00 | |
| 19. | 3 | గుప్తా కళ్యాణ మండపం ఇ.ఎల్.ఎస్.ఆర్. కు బూస్టర్ పంప్ సెట్లు వేయుట. | 18.00 | 18.00 | |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
|---|---|---|---|---|---|
| 20. | 3 | పి.హెచ్. ఇంజినీరింగ్ డిపార్టుమెంట్ వారికి 10 MGD స్కీము క్రింద పేమెంట్ చేయుటకు | 19.82 | 0.00 | సవరణ ప్రతిపాదనలు కోరియున్నారు. |
| 21. | | SLB కొరకు | 5.00 | 5.00 | |
| 22. | | DEABAS కొరకు | 14.40 | 14.40 | |
| 23. | | ఫైర్ హాజార్డ్ కొరకు | 197.80 | 197.80 | |
| 24. | 1 | ఎర్రకట్ట నుండి అంబేద్కర్ నగర్ పాకలు వరకు అవుట్‌ఫాల్ డ్రయిన్ నిర్మాణము | 135.00 | 135.00 | |
| 25. | 1 | కల్వర్టు నుండి బుడమేరు కల్వర్టు వరకు కె.ఎల్.రావు నగర్ అవుట్ ఫాల్ డ్రయినును పొడిగించుట | 50.00 | 50.00 | |
| 26. | 2 | కనకదుర్గా నగర్ నందు 1000 కె.ఎల్. కెపాసిటి గల ఇ.ఎల్.ఎస్.ఆర్. నిర్మాణము | 189.00 | 189.00 | |
| 27. | 3 | ప్రకాశం బ్యారెజ్, మోడల్ గెస్ట్ హౌస్ వెనుక ఇన్‌టేక్ వెల్ మరియు పంప్ హౌస్ ల బ్యాలన్స్ పోర్షన్ నిర్మాణము మరియు నేవిగేషన్ ఛానల్ పీద ఫుట్ బ్రిడ్జి నిర్మించుట. | 185.00 | 0.00 | సవరణ ప్రతిపాదనలు కోరియున్నారు. |
| 28. | 3 | మాచవరం 1500 కె.ఎల్. ఇ.ఎల్.ఎస్.ఆర్. కు 315 mm dia 200 mm dia హెచ్.డి.పి.ఇ. డిస్ట్రిబ్యూషన్ మెయిన్ వేయుట. | 68.00 | 68.000 | |
| | | **Total** | **1978.02** | **1748.20** | |

తదుపరి కమీషనరు మరియు డైరక్టరు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి ఆదేశానుసారము, ఈ దిగువ తెలిపిన పనులకు పనియొక్క పేరు సవరించి కొత్త ప్రతిపాదనలు కౌన్సిలు వారి ఆమోదముతో C.R. No.200, Dt.05-07-2013ను ఈ ఆఫీసు లేఖ నెం.V1-144464/10, తేది.14-09-2013 ద్వారా CDMA వారికి పంపటమైనది.

| **క్రమ సంఖ్య** | **సర్కిల్ నెం.** | **కౌన్సిలు తీర్మానము నెం.1/169, తేది.25-04-2013 ప్రకారము పని వివరము** | **సవరించబడిన పని వివరము** | **అంచనా విలువ రూ. లక్షలలో** |
|---|---|---|---|---|
| 1 | 1 | ఉర్మిళా సుబ్బారావు నగర్ మరియు కబేళా రోడ్డు జంక్షన్ నందు కల్వర్టు నిర్మాణము | జోజినగర్ అవుట్‌ఫాల్ డ్రయిన్ పొడిగించుట. | 25.00 |
| 2 | 3 | ప్రకాశం బ్యారెజ్, మోడల్ గెస్ట్ హౌస్ వెనుక ఇన్‌టేక్ వెల్ మరియు పంప్ హౌస్ ల బ్యాలన్స్ పోర్షన్ నిర్మాణము మరియు నేవిగేషన్ ఛానల్ పీద ఫుట్ బ్రిడ్జి నిర్మించుట. | ప్రకాశం బ్యారెజ్, మోడల్ గెస్ట్ హౌస్ వెనుక ఇన్‌టేక్ వెల్ మరియు పంప్ హౌస్ ల బ్యాలన్స్ పోర్షన్ నిర్మించుట. | 185.00 |
| 3 | 3 | పి.హెచ్. ఇంజినీరింగ్ డిపార్టుమెంట్ వారికి 10 MGD స్కీము క్రింద పేమెంట్ చేయుటకు | రామలింగేశ్వర నగర్ 10 MGD మంచినీటి పథకము క్రింద బ్యాలన్స్ వర్కులు పూర్తి చేయుటకు | 19.82 |

అందువలన పైన పేర్కొనబడిన పనుల వివరములను టెండర్లు పిలిచి త్వరితగతిన పనులు పూర్తి చేయుటకు కౌన్సిలు వారికి సమాచారము తెలియచేయుటకు వచ్చిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.V1-144464/2010)

9/223 - విజయవాడ నగరములో అభివృద్ధి పనులు చేపట్టు నిమిత్తము 2013-2014 ఆర్థిక సంవత్సరమునకు 13వ ఆర్థిక ప్రణాళిక కమీషన్ వారు మంజూరు చేసిన రూ.1748.20 లక్షల అంచనా విలువతో పనులు చేపట్టుట కొరకు కమీషనరు మరియు డైరక్టరు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు వారి ప్రొసీడింగ్స్ నెం.6267/13th FC/CDMA/2013-14, Dt.13-09-2013 నందు ఆమోదము తెలిపియున్నారు.

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము నెం.15, తేది.16-07-2013 విజయవాడ మునిసిపల్ యాక్ట్ సెక్షన్ 5-A, Cl.IV ప్రకారము రూ.200.00 లక్షల పైబడిన అంచనా విలువ గల పనులకు కౌన్సిలు వారి పరిపాలనాపరమైన అనుమతి తరువాత గవర్నమెంటు వారి ఆమోదమునకు పంపవలసియున్నది.

| క్రమ సంఖ్య | సర్కిల్ నెం. | పని వివరము | అంచనా విలువ రూ. లక్షలలో |
|---|---|---|---|
| 1 | 1 | ఉర్మిళా సుబ్బారావు నగర్ నందు 1500 కె.ఎల్. కెపాసిటి గల ఇ.ఎల్.ఎస్.ఆర్. నిర్మాణము | 300.00 |

అందువలన పైన పేర్కొనబడిన పనికి పరిపాలనాపరమైన అనుమతి మరియు టెండర్లు పిలిచి త్వరితగతిన పని చేపట్టుటకు కౌన్సిలు వారి అనుమతి కోరుతూ మరియు గవర్నమెంటు వారి ఆమోదమునకు పంపుటకు వచ్చిన ఆఫీసు సూచన చదవటమైనది.

**Rc.V1-144464/2010**

10/224- విజయవాడ నగరములో అభివృద్ధి పనులు చేపట్టు నిమిత్తము 2013-2014 ఆర్థిక సంవత్సరమునకు 13వ ఆర్థిక ప్రణాళిక కమీషన్ వారు మంజూరు చేసిన రూ.1748.20 లక్షల అంచనా విలువతో పనులు చేపట్టుట కొరకు కమీషనరు మరియు డైరక్టరు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు వారి ప్రొసీడింగ్స్ నెం.6267/13th FC/CDMA/2013-14, Dt.13-09-2013 నందు ఆమోదము తెలిపియున్నారు.

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము నెం.15, తేది.16-07-2013 విజయవాడ మునిసిపల్ యాక్ట్ సెక్షన్ 5-A, Cl.III ప్రకారము రూ.50.00 లక్షలు నుండి రూ.200.00 లక్షలు వరకు అంచనా విలువ గల పనులకు కౌన్సిలు వారి పరిపాలనాపరమైన అనుమతి మరియు టెండర్లు పిలుచుటకు అధికారము ఇవ్వబడినది.

| క్రమ సంఖ్య | సర్కిల్ నెం. | పని వివరము | అంచనా విలువ రూ. లక్షలలో |
|---|---|---|---|
| 1 | 2 | రాజీవ్ నగర్ ఇ.ఎల్.ఎస్.ఆర్. నుండి ఉడా కాలనీ ఇ.ఎల్.ఎస్.ఆర్. వరకు పంపింగ్ మెయిన్ వేయుట | 60.00 |
| 2 | 2 | తుమ్మలపల్లి కళాక్షేత్రము నుండి చిట్టూరి విశ్వేశ్వరయ్య బ్రిడ్జి వరకు 800mm dia PSC పైపులైనును 800mm dia DI పంపింగ్ మెయిన్‌గా మార్చుట. | 130.00 |
| 3 | 2 | రాజీవ్ నగర్ ఇ.ఎల్.ఎస్.ఆర్. కు 600mm dia PSC పైపు లైనును DI పంపింగ్ మెయిన్‌గా మార్చుట. | 81.00 |
| 4 | 3 | మోడల్ గెస్ట్ హౌస్ వద్ద రా వాటర్ ఇన్‌టేక్ వెల్ నుండి రథం సెంటర్ వరకు 1000 mm dia DI పంపింగ్ మెయిన్ వేయుట. | 194.00 |
| 5 | 1 | ఎర్రకట్ట నుండి అంబేద్కర్ నగర్ పాకలు వరకు అవుట్‌ఫాల్ డ్రయిన్ నిర్మాణము | 135.00 |
| 6 | 2 | కనకదుర్గా నగర్ నందు 1000 కె.ఎల్. కెపాసిటి గల ఇ.ఎల్.ఎస్.ఆర్. నిర్మాణము | 189.00 |
| 7 | 3 | ప్రకాశం బ్యారెజ్, మోడల్ గెస్ట్ హౌస్ వెనుక ఇన్‌టేక్ వెల్ మరియు పంప్ హౌస్ ల బ్యాలన్స్ పోర్షన్ నిర్మాణము మరియు నేవిగేషన్ ఛానల్ పీద ఫుట్ బ్రిడ్జి నిర్మించుట. | 185.00 |
| 8 | 3 | మాచవరం 1500 కె.ఎల్. ఇ.ఎల్.ఎస్.ఆర్. కు 315 mm dia 200 mm dia హెచ్.డి.పి.ఇ. డిస్ట్రిబ్యూషన్ మెయిన్ వేయుట. | 68.00 |

అందువలన పైన పేర్కొనబడిన 8 పనులకు పరిపాలనాపరమైన అనుమతి మరియు టెండర్లు పిలిచి త్వరితగతిన పని చేపట్టుటకు కౌన్సిలు వారి అనుమతి కోరుతూ మరియు గవర్నమెంటు వారి ఆమోదమునకు పంపుటకు వచ్చిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.V1-144464/2010)

11/225- ప్రభుత్వము వారు జి.ఓ.యం.యస్. నెం.380, ది.01-08-2013 గల ఉత్తర్వులలో క్రొత్తగా టెలి కమ్యూనికేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ టవర్స్ ఏర్పాటుకు అనుమతించుటకుగాను Comrehensive Guidelines యిచ్చియున్నారు.

సదరు గైడ్ లైన్స్ ప్రకారము నగరపాలక సంస్థ పరిధిలో క్రొత్తగా టెలికం టవర్స్ ఏర్పాటుకు అనుమతి మంజూరు చేయుటకు ఫీజు రూ.1,00,000/-లుగా నిర్ణయించడమైనది.

ఇప్పటి వరకూ విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో క్రొత్తగా టెలికం టవర్ ఏర్పాటుకు రూ.25,000/-లు ఫీజుగా, రూ.6,000/-లు రెన్యూవల్ ఫీజు క్రింద ప్రతి సంవత్సరము కౌన్సిల్ తీర్మానము నెం.26, ది.12-01-2011 ప్రకారము వసూలు చేయబడుచున్నది.

ప్రభుత్వము వారు జారీ చేసిన జి.ఓ.యం.యస్. నెం.380, ది.01-08-2013 ను రికార్డు చేయుటకు వుంచుచూ, ప్రస్తుతము ప్రభుత్వము వారు జారీ చేసిన జి.ఓ.యం.యస్. నెం.380, ది.01-08-2013 ప్రకారము క్రొత్తగా టెలికం టవర్స్ ఏర్పాటుకు అనుమతి యిచ్చుటకు రూ.1,00,000/-లు అనుమతి ఫీజుగా వసూలు చేయుటకు, గతములో కౌన్సిల్ వారు తీర్మానించిన విధముగా ప్రతి సంవత్సరము రెన్యూవల్ ఫీజు క్రింద రూ.24,000/-లు చొప్పున ఇప్పటికే వున్న టవర్స్ మరియు క్రొత్తగా అనుమతి మంజూరు చేయు టవర్స్‌పై ప్రతి సంవత్సరము వసూలు చేయుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి1-151111/2013).

12/226- సూపరింటెండింగ్ ఇంజనీర్ (Operation), ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పోరేషన్ లిమిటెడ్ (APSPDCL) విజయవాడ వారు నెం.SE/O/Vja./Tech./F.55/D.No.2217/13, dt.20-09-13 గల లేఖలో 33/11 కె.వి. సబ్ స్టేషన్ నిర్మాణం కొరకు గాంధీజీ మున్సిపల్ కార్పోరేషన్ హైస్కూలు, విజయవాడ-1 ప్రాంగణంలో స్థలం కేటాయించవలసినదిగా కోరివున్నారు. శ్రీ వెల్లంపల్లి శ్రీనివాసరావు, M.L.A., విజయవాడ (వెస్ట్) వారు గాంధీజీ మున్సిపల్ హైస్కూలులో 33/11 కె.వి. సబ్‌స్టేషన్ నిర్మాణం కొరకు స్థలం కేటాయించుటకు తగిన చర్యలు తీసుకొనవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-X, విజయవాడ నగరపాలక సంస్థ వారు ది.24-09-2013 గల రిమార్కులలో గాంధీజీ మున్సిపల్ హైస్కూలులోని భద్రతా మరియు స్కూలు రాకపోకల దృష్ట్యా ఇన్‌డోర్‌టైప్ సబ్‌స్టేషన్ నిర్మాణం కొరకు స్కెచ్‌లో చూపిన విధంగా నార్త్-వెస్ట్ కార్నర్‌లోని 12x13 మీ.లు లేక 186.60 చ.గ.ల స్థలము అనువుగా వుండునని తెలిపియున్నారు. ఇందుపై కమీషనర్ గారి ఆదేశముల ప్రకారం స్థలము విలువ నిర్ణయించుటకు సబ్-రిజిష్ట్రర్, గాంధీనగరం వారికి లేఖ వ్రాయడమైనది.

ఇందుపై జాయింట్ సబ్-రిజిష్ట్రర్-1, విజయవాడ వారు గాంధీజీ మున్సిపల్ హైస్కూలు వద్ద డోర్ నెం.11-31-99లో మార్కెట్ విలువ చ.గ. రూ.36,000/-లుగా వున్నట్లు తెలిపివున్నారు. సదరు రేటు ప్రకారం గాంధీజీ మున్సిపల్ హైస్కూలులోని 186.60 చ.గ.ల స్థలము విలువ మొత్తం రూ.67,17,600/-లు అయినది మరియు అర్బన్ తాహసిల్దారు విజయవాడ నిర్ణయించిన మార్కెట్టు విలువ గాని, పై రెండింటి విలువలలో ఏది ఎక్కువైతే అది చెల్లించు షరతు పై లేక నగరపాలక సంస్థ విద్యుత్ బిల్లులలో సదరు మొత్తము సర్దుబాటు చేయు పద్ధతి పై APSPDCL వారు 33/11 కె.వి ఇన్‌డోర్ టైప్ సబ్‌స్టేషన్ నిర్మాణం నిమిత్తం గాంధీజీ మున్సిపల్ హైస్కూలులో స్కెచ్‌లో చూపిన విధంగా 186.60 చ.గ.ల స్థలమును ప్రభుత్వం వారి అనుమతికి లోబడి కేటాయించుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-146513/13)

13/227- శ్రీ మల్లాది విష్ణు గారు MLA విజయవాడ సెంట్రల్ వారు ది.08-09-2009 గల లేఖలో అజిత్‌సింగ్ నగర్‌లోని అవామ్ ఈద్గా సంక్షేమ సంఘం వారి దరఖాస్తును జతపరచుచూ రంజాన్ మరియు బక్రీద్ పండుగల సందర్భములో అజిత్‌సింగ్ నగర్‌లోని మున్సిపల్ షాధీఖానా గ్రౌండ్‌లో ఈదుల్ ఫితర్ నమాజ్ చేసుకొనుటకు అనుమతించవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై అజిత్‌సింగ్ నగర్‌లోని అవామ్ ఈద్గా సంక్షేమ సంఘం వారు రంజాన్ మరియు బక్రీద్ పండుగల సందర్భములో అజిత్‌సింగ్ నగర్‌లో వున్న మున్సిపల్ షాధీఖానా గ్రౌండ్‌లో ఈదుల్ ఫితర్ నమాజ్ చేసుకొనుటకు అనుమతించుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కొరకు వుంచగా కౌన్సిల్ వారు తమ తీర్మానము నెం.331, ది.04-08-2010లో అజిత్‌సింగ్ నగర్‌లో వున్న మున్సిపల్ షాధీఖానా గ్రౌండ్‌లో షాధీఖానా నిర్మాణమునకు సంబంధించినటువంటి ప్రాంతమును మినహాయించి ఖాళీగా వున్న స్థలములో అజిత్‌సింగ్ నగర్‌లోని 1600 గజముల అవాం ఈద్గా సంక్షేమ సంఘము వారికి ఈద్గా నిర్మించుటకు పడమర వైపు స్థలములో కేటాయించవలసినదిగా తీర్మానించియున్నారు.

ఇందుపై తెలియజేయునది, అజిత్‌సింగ్ నగర్‌లోని ఎల్.పి. నెం.47/74లోని రిజర్వుడు ఖాళీ స్థలములో విజయవాడ నగరపాలక సంస్థ వారిచే షాధీఖానా నిర్మించబడినది. మొత్తం స్థలము ఎ.1.50 సెంట్లలో షాదిఖానాను ఎ.0.87 సెంట్లలో నిర్మించబడినది మరియు మిగిలిన ఎ.0.63 సెంట్ల స్థలము షాధీఖానాకు ఉత్తర, తూర్పు వైపున వున్న దానికి ఫెన్సింగ్ వేయబడినది, పండుగల సందర్భములో నమాజ్ కొరకు ఉపయోగించుకొనుచున్నారు.

ప్రభుత్వం వారు జి.ఓ. నెం.72, ది.20-02-2002లో గౌ॥ హై కోర్టు వారు W.P. No.26276/96లో గౌ॥ సుప్రీం కోర్టు జడ్జిమెంట్ నెం.SC-1902 మరియు SC-577 ప్రకారం పార్క్‌లు, ఆట స్థలములకు రిజర్వు చేయబడిన స్థలములు ఇతర ఉపయోగములకు వినియోగించవలదని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. గౌ॥ హై కోర్టు వారు W.P. No.15188/2006 ఇంటీరియం ఉత్తర్వులలో కోర్టు వారు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం పబ్లిక్ పార్క్స్, రిక్రియేషన్ కొరకు నిర్ధేశించిన స్థలాలను ఇతర ఉపయోగములకు వినియోగించవలదని ఆదేశించియున్నారు.

ఇందుపై కౌన్సిల్ తీర్మానము నెం.331, ది.04-08-2010 ప్రకారము అజిత్‌సింగ్ నగర్‌లోని 1600 గజముల స్థలమును అవామ్ ఈద్గా సంక్షేమ సంఘం వారికి ఈద్గా నిర్మించుటకు కేటాయించుటపై ది.1-2-2013 గల లేఖ ద్వారా ప్రభుత్వం వారికి వ్రాయగా ప్రభుత్వము వారు మెమో నెం.3679/జె1/2013, ది.11-6-2013 గల మెమోలో కౌన్సిల్ తీర్మానము ప్రకారం ప్రతిపాదన G.O.Ms. No.72 MA, dt.20-02-2002కి విరుద్ధముగా వున్నందున కౌన్సిల్ తీర్మానము నెం.331, ది.4-8-2010ని రద్దుపరచుటకు ప్రతిపాదన పంపవలసినదిగా కోరివున్నారు.

కావున, ప్రభుత్వము వారు తమ మెమో నెం.3679/జె1/2013, ది.11-06-2013లో ఆదేశించిన విధముగా కౌన్సిల్ తీర్మానము నెం.331, ది.04-08-2010ని రద్దుపరచుటకుగాను ప్రభుత్వము వారికి ప్రతిపాదన పంపటపై కౌన్సిల్ వారి నిర్ణయం కొరకు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-141836/10).

14/228- విజయవాడ నగరపాలక సంస్థకు డంపింగ్ యార్డు కొరకు అనువైన భూమిని గుర్తించుటకుగాను తహశిల్దార్స్, మండల సర్వేయర్స్, విజయవాడ నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ శాఖ, పబ్లిక్ హెల్త్ శాఖ, పట్టణ ప్రణాళిక శాఖల అధికారులు, సిబ్బంది జాయింట్‌గా జిల్లా పరిసర గ్రామాలలో భూములను తనిఖీ చేయడమైనది.

సదరు తనిఖీలో పాతపాడు గ్రామంలోని ఆర్.ఎస్. నెం.192/1, 2A, 2C, 3A, 3C, 4, 5, 6 మరియు R.S. No.193/1A, 2, 3, 4, 5, 6A, 6C, 7B లలోని మొత్తము ఎ.22.71 సెంట్ల భూమి ప్రభుత్వ డ్రై ల్యాండ్‌గా (పట్టాల్యాండ్) సర్వే రికార్డుల ప్రకారం వున్నది. సదరు భూమి డంపింగ్ యార్డుకి అనువుగా వున్నది. సింగ్‌నగర్, పాయకాపురం మొదలయిన ఏరియాలలోని గార్బేజి సదరు ఏరియాలో డంపింగ్ చేయుటకు వీలుగా వుండును.

ఇందుపై ది.24-06-2013 గల లేఖ ద్వారా జిల్లా కలెక్టర్ గారికి సదరు పాతపాడులోని ఎ.22.71 సెంట్ల భూమిని భూ సేకరణ చేయవలసినదిగా లేఖ వ్రాయగా, సబ్-కలెక్టర్, విజయవాడ వారు నెం.B3-1292/3, ది.23-07-2013 గల లేఖలో సదరు భూమి భూ సేకరణ కొరకు భూ

సేకరణ ప్రతిపాదనలను ఫారం -1, F.M.B., షెడ్యూల్స్ మరియు పరిపాలనా (నిధులు) మంజూరుతో పంపవలసినదిగా కోరివున్నారు.

కావున డంపింగ్ యార్డు కొరకు పాతపాడు గ్రామం ఆర్.ఎస్. నెం.192/1 మొదలయిన పైన తెలిపిన సర్వే నెంబర్లలోని ఎ.22.71 సెంట్ల భూమిని భూ సేకరణ ద్వారా సేకరించుటకు మరియు సదరు భూ సేకరణ కొరకు నున్న గ్రామంలో, 100 ఎకరముల భూ సేకరణ కొరకు (సదరు భూ సేకరణ విరమించడమైనది) విజయవాడ నగరపాలక సంస్థ వారిచే చెల్లించిన రూ.9.00 కోట్ల రూపాయల నిధులలో అవసరమయిన నిధులను వినియోగించుటకు కౌన్సిల్ వారి ఆమోదం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-140046/2013).

15/229- విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య శాఖలో 22వ డివిజను నందు గల సుభాష్ చంద్రబోస్ యువజన సంఘం (గ్రూపు కోడ్ నెం.106) లో సి.యం.ఇ.వై. వర్కరుగా పనిచేయుచున్నటువంటి శ్రీ బొందపాటి జాన్ ది.05-10-2013న ఉదయము పూట విధులకు హాజరగుచున్నప్పుడు ఆటో బోల్తాపడి ప్రమాదము జరిగినది. గవర్నమెంటు హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ ది.05-10-2013న సదరు సి.యం.ఇ.వై., వర్కరు మరణించుట జరిగినది.

ఆ తదుపరి వారి కుటుంబ సభ్యులైన శ్రీమతి బి.అమ్మాజీ, వైఫాఫ్ బి.జాన్ గారు వారి కుటుంబమునకు ఎటువంటి ఆధారము లేదని అందుచేత వారికి మట్టి ఖర్చులు మరియు ఎక్స్‌గ్రేషియా (నష్ట పరిహారము) చెల్లించవలసినదిగా కోరియున్నారు.

శ్రీ బి.జాన్ గారి భార్య శ్రీమతి బి.అమ్మాజీ గారికి రూ.2000/-లు మట్టి ఖర్చుల నిమిత్తము రూ.50,000/- ఎక్స్‌గ్రేషియా నిమిత్తము నగరపాలక సంస్థ జనరల్ ఫండు అక్కౌంటు నుండి ఓచరు నెం.4172/10-13 ద్వారా మొత్తము రూ.52,000/- చెల్లించడము జరిగినది. సదరు ఎక్స్‌గ్రేషియా రూ.52,000/-లు చెల్లించుచూ ఆఫీసు వారు తీసుకొన్న చర్యను క్రమబద్ధము (రాటిఫై) చేయవలసినదిగా కౌన్సిల్ వారి ముందుంచుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎఫ్.15-129089/11).

16/230- నగరపాలక సంస్థకు చెందిన గాంధీజీ మున్సిపల్ హైస్కూలు బిల్డింగ్ మొదటి అంతస్థు నందు గల 3720 చ.మీల స్థలములో గల 23 రూములు మరియు 6020 చ.మీల ఖాళీ స్థలమును B.R.G.K.S.V. Educational Society వారికి మహిళా కళాశాల నిర్వహించుటకుగాను ది.31-01-1991 నుండి 30-01-2016 వరకు 25 సంవత్సరముల లీజుకు కేటాయించబడినది (జి.ఓ.యం.యస్.నెం.299, ది.29-04-1993). సంవత్సరమునకు అద్దె రూ.27,020/-లుగా నిర్ణయింపబడి ప్రతి మూడు సంవత్సరములకు 33 1/3% పెంపుదలతో ప్రతి సంవత్సరము మార్చి 31 నాటికి చెల్లించవలసియున్నది. సొసైటీ వారు సకాలములో అద్దెలు చెల్లించుచున్నారు.

ది.10-2-2011 తేదీ గల లేఖ నందు సెక్రెటరీ B.R.G.K.S.V. Educational Society వారు నగరపాలక సంస్థకు చెందిన గాంధీజీ మున్సిపల్ హైస్కూలు బిల్డింగ్ మొదటి అంతస్థును 25వ సంవత్సరముల కాలమునకు వారికి లీజుకు కేటాయించి నారనియు, సదరు మొదటి అంతస్థు నందు 'గాంధీజీ మహిళా కళాశాల' ను 1991వ సంవత్సరములో ఏర్పాటు చేసినామనియు, జూనియర్ కాలేజిగా ప్రారంభించి తదుపరి డిగ్రీ మరియు పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను కూడా మహిళల కొరకు ప్రారంభించుట జరిగినదనియు తెలియజేసియున్నారు. సదరు కళాశాల నిర్వహణ నిమిత్తము ప్రస్తుత లీజుకాలము ముగిసిన తదుపరి నుండి లీజుకాలమును మరియొక 25 సంవత్సరముల కాలమునకు పొడిగించవలసినదిగా కోరియున్నారు.

గాంధీజీ మున్సిపల్ హైస్కూలు బిల్డింగ్ మొదటి అంతస్థును B.R.G.K.S.V. Educational Society వారికి కేటాయించిన లీజుకాలము ది.30-1-2016 వరకు కలదు. సదరు సొసైటి వారి అభ్యర్ధనను కౌన్సిల్ వారి ముందుంచగా కౌన్సిల్ వారి తీర్మానము నెం.38,

ది.04-03-2011 నందు లీజు కంటిన్యూయేషన్ ఉన్నందున, కమీషనరుగారు కమిటీలో ఉన్నందున, మార్కెట్ విలువను దృష్టిలో ఉంచుకొని 2012 నుండి రూ.5 లక్షలకు లీజు రేటు పెంచుటకు, M.O.A లో ఉన్న కండీషన్స్‌ను ఉల్లంఘించిన యెడల పీనల్ ప్రొవిజన్ పెట్టుటకు మరియు వారి వినతిని ప్రభుత్వము వారికి 25 సం.ల లీజు పెంపుదలకై పంపుటకు తీర్మానించడమైనది.

సదరు తీర్మానము ననుసరించి ది.16-03-2011న గల లేఖ ద్వారా ప్రభుత్వము వారిని B.R.G.K.S.V. Educational Society వారికి గాంధీజీ మున్సిపల్ హైస్కూలు బిల్డింగ్ మొదటి అంతస్థు నందు కేటాయించిన 23 గదుల లీజు 30-01-2016తో ముగియు చున్నందున తదుపరి మరియొక 25 సం.ల కాలమునకు పొడిగించు విషయముగా తగు ఆదేశములను కోరడమైనది. కానీ ప్రభుత్వము వారి నుండి ఏవిధమైన ఉత్తర్వులు ఇప్పటి వరకూ వచ్చియుండలేదు. మరియు 2012 సం. నుండి రూ.5 లక్షలు లీజు మొత్తము చెల్లించవలసినదిగా సొసైటి వారికి నోటీసు జారీ చేయబడినది. కానీ సదరు సొసైటీ వారు లీజు అగ్రిమెంటు ప్రకారము ప్రతి 3 సం.లకు 33 1/3% పెంపుదలతో మాత్రమే 2012 సం.నకు రూ.2,03,500/-లు లీజు మొత్తముగా చెల్లించినారు.

కానీ ఇటీవల ప్రభుత్వము వారు జి.ఓ.యం.యస్ నెం.120, తేది.31-3-2011న గల ఉత్తర్వులందు 25 సం.ల కాలపరిమితి మించియున్న లీజులను రెన్యూవల్ చేయవలదనియూ మరియు బహిరంగ వేలమునకు వెళ్ళవలసినదిగా ఆదేశించియున్నారు. సదరు ఉత్తర్వులందు లీజు పొడిగింపు 3సం.లకు పైబడి మరియు 25 సం.లకు మించకుండా ప్రభుత్వము వారి అనుమతితో, లీజు మొత్తమును లీజుదారుని అంగీకారముతో ప్రతి 3సం.లకు 33 1/3% కానీ లేదా ఆయా ప్రాంతములోని మార్కెట్ విలువ ఆధారముగా కానీ ఏది ఎక్కువ అయితే దానిని పెంపుదల చేయవలసినదిగా సూచించియున్నారు. సదరు ప్రభుత్వ ఉత్తర్వులను రికార్డు నిమిత్తం కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

సదరు ఉత్తర్వులను పరిగణలోనికి తీసుకొనుచూ ది.04-03-2011 తేదిన కౌన్సిల్ వారు తీర్మానించిన విధముగా ది.30-01-2016 తదుపరి లీజు పొడిగించబడదని, B.R.G.K.S.V. Educational Society వారికి కేటాయించిన లీజు కాలము ది.30-01-2016తోనే 25 సం.ల లీజుకాలము ముగియుచున్నందున మరియు సదరు లీజు ముగిసిన తదుపరి లీజుకు కేటాయించిన ప్రదేశమును యధాతధస్థితిలో నగరపాలక సంస్థ వారికి అప్పగించవలసినదిగా సదరు సొసైటీ వారికి నోటీసు జారీ చేయుటకు మరియు 2012 నుండి లీజు మొత్తము రూ.5 లక్షలు చెల్లించని కారణముగా ఈ విషయములో తగు నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదడమైనది.
(ఆర్.సి.ఎన్1-2632/91).

17/231- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన రెవిన్యూ సివిల్ మిస్‌లేనియస్ సెకండ్ అప్పీల్ (CMSA) పెండింగ్ మరియు క్రొత్త కేసులు, యితర ఆర్థికపరమైన ముఖ్యమైన కేసులు మరియు ఆంధ్రప్రదేశ్ ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కేసులను వాదించుటకు కౌన్సిలు తీర్మానము నెం.13/181, తేది. 25-4-13 ద్వారా శ్రీమతి జి. ఝాన్సీ, అడ్వకేటు వారిని స్టాండింగ్ కౌన్సిలుగా 30-11-2013 వరకు కొనసాగించబడినది. మరియు తదుపరి వారి పని ప్రావీణ్యతను అంచనా వేసి తదుపరి కాలమునకు కొనసాగించవలెనో లేదో నిర్ణయించబడునని తీర్మానించడమైనది.

హైకోర్టు నందు గల సివిల్ మిస్‌లేనియస్ సెకండ్ అప్పీల్ కేసులు సుమారు 115 కేసులు పెండింగ్‌లో ఉన్నందున శ్రీమతి జి. ఝాన్సీ, అడ్వకేటు వారే సదరు కేసులను వాదించుచున్నందున మరియు ఆంధ్రప్రదేశ్ ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కేసులు వాదించుటకు ఎవరిని ప్రభుత్వము వారు నియమించనందున, రెవిన్యూ సివిల్ మిస్‌లేనియస్ సెకండ్ అప్పీల్

(CMSA) పెండింగ్ మరియు క్రొత్త కేసులు శ్రీమతి జి. ఝాన్సీ, అడ్వకేటు వారు చూచుటకు, ఆర్థికపరమైన ముఖ్యమైన కేసులు మరియు ఆంధ్రప్రదేశ్ ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కేసులను వాదించుటకుగానూ, హైదరాబాదు నగరపాలక సంస్థ చట్టము 1955 నందలి సెక్షను 674 ననుసరించి శ్రీమతి జి. ఝాన్సీ, అడ్వకేటు వారిని తేది: 31-05-2014 వరకు స్టాండింగ్ కౌన్సిలుగా కొనసాగించుటకుగాను కౌన్సిలు వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.
(Rc.L3-137899/2011)

18/232- ప్రభుత్వము వారు జి.ఓ.యం.యస్. నెం.425 యం.ఏ. అండ్ యు.డి. డిపార్టుమెంటు, తేది: 27-09-2013 ద్వారా విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న టీచింగ్ అండ్ నాన్-టీచింగ్ సిబ్బందికి "010" హెడ్ క్రింద ట్రెజరీ ద్వారా వారికి జీతములు చెల్లించడానికి ఉత్తర్వులు ఇచ్చినారనియు, సదరు జి.ఓ.ను రికార్డు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.కె1-145114/2009)

19/233- ప్రభుత్వము వారు జి.ఓ.యం.యస్. నెం.67 ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్, తేది: 14-11-2013 నందు టీచింగ్ మరియు నాన్-టీచింగ్ వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన ప్రతిపాదనకు విరుద్ధముగా ది.22-08-2013 నుండి 10-10-2013 వరకు సమ్మెలో పాల్గొన్నారనియు, సదరు సమ్మె కాలమునకు 33 సెలవు దినములలో పనిచేసే విదముగా ప్రభుత్వము వారు అంగీకరించి సదరు సమ్మె కాలమును డ్యూటీ పిరియడ్‌గా పరిగణించినారనియు, సదరు సమ్మెలో పాల్గొన్న టీచింగ్ మరియు నాన్-టీచింగ్ సిబ్బందికి సమ్మె కాలమునకు జీతం తీసుకొనుటకు ప్రభుత్వము వారు అనుమతించినారనియు, సదరు జి.ఓ.ను రికార్డు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.కె1-145114/2009)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.
నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

**విజయవాడ నగరపాలక సంస్థ నందు ది.20-12-2013న జరిగిన కౌన్సిల్ సమావేశములో టేబుల్ అంశములుగా ప్రత్యేక అధికారి గారి నిర్ణయము కొరకు ప్రవేశపెట్టబడిన అంశములు.**

20/234- ప్రభుత్వము వారు జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ యాక్టు నెం.1955కు, యాక్టు నెం.15/2013 ద్వారా కొన్ని సవరణలు చేయడమైనది. ఈ సవరణలు యాక్టు నెం.15/2013, తేది.16-07-2013వ తేదీన రెవిన్యూ, టౌన్ ప్లానింగ్ మరియు ఇంజనీరింగ్ శాఖలకు సంబంధించి ఆర్థికముగా మరియు పరిపాలనాపరముగా అధికారములను కమీషనరు మరియు మునిసిపల్ కౌన్సిల్‌కు ఇవ్వటమైనది.

కావున, మునిసిపల్ కార్పోరేషన్ హైదరాబాదు యాక్టు 1955కు, యాక్టు నెం.15/2013తో జరిగిన సవరణలను రికార్డు నిమిత్తము కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(ఆర్.సి.సి1-127567/2011).

21/235- విజయవాడ నగరపాలక సంస్థ నందు మేనేజరు మరియు అదనపు అకౌంటెంటు పోస్టులు ఖాళీలు కలవు. కౌన్సిలు తీర్మానము నెం.151, తేది: 30-06-2010 అనుసరించి శ్రీమతి ఎ. నాగకుమారి మరియు శ్రీ వై.రాజేంద్రప్రసాద్, సూపరింటెండెంటులకు అదనపు అకౌంటెంటు మరియు మేనేజరుగా పదోన్నతులు కల్పించవలసినదిగా ప్రభుత్వము వారిని కోరడమైనది. ప్రభుత్వము వారి నుండి ఉత్తర్వులు రావలసియున్నది.

శ్రీమతి బి.లలితాంబ, అదనపు అకౌంటెంటుకు మునిసిపల్ కమీషనర్ గ్రేడ్-2 గా పదోన్నతి వచ్చినందున ది.17-12-2009 నుండి అదనపు అకౌంటెంటు పోస్టు ఖాళీగా కలదు. శ్రీ ఎ.మధుసూదన రావు, మేనేజరు గారు ది.31-07-2008వ తేదీన పదవీ విరమణ చేసియున్నందున ది.01-08-2008 నుండి మేనజరు పోస్టు ఖాళీగా వున్నది. సీనియారిటీ లిస్టులో మొదటి స్థానమునందున్న శ్రీ యమ్.వి.సుబ్బారావు గారు అనారోగ్య కారణముల దృష్ట్యా పదోన్నతి వలదని లిఖితపూర్వకముగా తెలిపినారు. శ్రీ వై.రాజేంద్రప్రసాద్, సూపరింటెండెంటు గారు ది.30-04-2013వ తేదీన పదవీ విరమణ చేసినారు.

సూపరింటెండెంటుల జాబితా నందు తర్వాతి స్థానములందున్న సూపరింటెండెంటులతో తయారు చేసిన ప్యానల్‌ను కౌన్సిల్ వారి ముందు సమర్పించడమైనది.

| | | |
|---|---|---|
| శ్రీమతి ఎ. నాగకుమారి, సూపరింటెండెంటు | .. | 14-07-1997 |
| శ్రీమతి సి.హెచ్.అనసూయా దేవి, సూపరింటెండెంటు | .. | 05-03-2007 |

పై ప్యానల్ ప్రభుత్వము వారి ఆమోదము కొరకు పంపుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.సి1-2349/93)

22/236- ది.06-09-2013 తేదీ గల లేఖ నెం.SE/O/VJA/Tech.F.No:2108/2013 నందు సూపరింటెండింగ్ ఇంజనీరు, APSPDCL వారు మధు గార్డెన్స్, విజయవాడ ప్రాంతములో కరెంటు వినియోగము పెరిగినందు వలన వచ్చు ఇబ్బందులను ఎదుర్కొనేందుకు అక్కడ 33/11 కె.వి. సబ్-స్టేషన్ అవసరమనియూ, ఆ ప్రాంతములో ప్రభుత్వ భూములు ఏమియూ లేవని, అదే ప్రాంతములో శ్రీ కాట్రగడ్డ మధుసూధన రావు, స్వాతంత్ర్య సమర యోధుని కుటుంబముచే విజయవాడ నగరపాలక సంస్థకు విరాళముగా ఇవ్వబడిన స్థలము 276.77 చ.గ.లలో ఈ మధ్య కాలములో పార్కు అభివృద్ధి చేయబడినదనియూ, సదరు స్థలములో ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణమునకు అవసరమైన స్థలమును కేటాయింపునకు కోరినారు.

పై విషయము నందు ది.22-09-2013 గల లేఖ నెం.466/2013 యందు గౌరవ విజయవాడ తూర్పు శాసన సభ సభ్యులు శ్రీ యలమంచిలి రవి గారు మొగల్రాజపురం ప్రాంతము నందు అపార్టుమెంట్లు, కమర్షియల్ కాంప్లెక్సుల నిర్మాణము వలన విద్యుత్ వినియోగము పెరిగినదనియూ, పెరిగిన వాడకము రీత్యా అదనపు సబ్ స్టేషన్ నిర్మాణము అవసరమనియూ, అందుకు మొగల్రాజపురం కరెంటు బావి వద్ద గల స్థలమును కేటాయింపు చేయవలసినదిగా కోరినారు.

అందుపై సమర్పించునది ఏమనగా పై స్థలము పార్కునకు విరాళముగా ఇవ్వబడినదనియూ, ప్రజా అవసరముల దృష్ట్యా 16’ x 11’ విస్తీర్ణము గల స్థలమును ఈ దిగువ షరతులకు లోబడి స్థలము కేటాయింపు చేయవచ్చును.

1) స్థలము విరాళముగా ఇచ్చిన స్థలము యజమాని నుండి స్థల వినియోగమును పార్కు నుండి మోడరన్ సబ్ స్టేషన్‌గా వినియోగించుకొనుటకు అంగీకారము పొందుటకు
2) స్థల మార్కెట్టు విలువ చెల్లింపు పై (అర్బన్ తాహాసిల్దారు నిర్ణయించిన మేరకు )
3) పార్కు నిర్మాణమునకు అగు వ్యయము రాబట్టుటకు
4) విద్యుత్ చార్జీల బిల్లును మినహాయించుటకు.

పై షరతులకు లోబడి స్థల కేటాయింపు చేయుటకు కౌన్సిలు వారి ఆమోదము కోరడమైనది. (ఆర్.సి.జి2-101546/2013)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

**పు ర ప రి పా ల నా శా ఖ**

శ్రీ టి. రామగోపాల్,
సూపరింటెండెంటు మరియు
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

టు
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి

ఆర్యా,

విషయము :- సమావేశములు - కౌన్సిల్ సమావేశము - తీర్మానములు - పంపుట - గురించి.

-:-

ది.20-12-2013 న జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భ వ దీ య,

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు
,, కమీషనరు గారికి.

సెక్రటరీ ఇన్‌ఛార్జి.

**ది.20-12-2013న జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/215 మరియు 2/216 | ఆమోదించటమైనది. |
| 3/217 మరియు 4/218 | రికార్డు చేయటమైనది. |
| 5/219 | ఆమోదించడమైనది. |
| 6/220 | ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 7/221 నుండి 10/224 వరకు | ఆమోదించడమైనది. |
| 11/225 | సెల్ టవర్స్ ఏర్పాటు చేయుటకు G.O.Ms.No.380 నందు Installation ఫీజు రూ.25,000/-ల నుండి రూ.1,00,000/-లు పెంచినందున మరియు రెన్యువల్ ఫీజు పెంపుదలపై ఏమియూ సూచించనందున ఫీజు పెంచిన దామాషాల ప్రకారము రెన్యువల్ ఫీజు రూ.24,000/-లుగా పెంచుట సమంజసముగా వున్నందున సదరు తీర్మానమును ఆమోదించటమైనది. |
| 12/226 | ఆమోదించడమైనది. |
| 13/227 మరియు 14/228 | ఆఫీసు రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది. |
| 15/229 | ర్యాటిఫై చేయడమైనది. |
| 16/230 మరియు 17/231 | ఆమోదించడమైనది. |
| 18/232 మరియు 19/233 | రికార్డు చేయడమైనది. |

**<u>ది.20-12-2013న జరిగిన కౌన్సిల్ సమావేశములో</u>**

**<u>టేబుల్ అంశములుగా ప్రవేశపెట్టబడిన అంశములపై తీర్మానములు</u>**

| | |
|---|---|
| 20/234 | రికార్డు చేయడమైనది. |
| 21/235 మరియు 22/236 | ఆమోదించడమైనది. |

సం./- టి.రామగోపాల్,
సూపరింటెండెంటు మరియు
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

సం./- ఎం. రఘునందనరావు,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు //